క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హాలియా : హాలియా సబ్‌స్టేషన్ పరిధిలోని హాలియా, యాచారం, అల్వాల, తిరుమలగిరి, రాజవరం గ్రామాలతో పాటు హజారిగూడెం సబ్‌స్టేషన్ పరిధిలో పలు ప్రాంతాలకు బుధవారం ఉదయం 08 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలగనున్నట్లు హాలియా విద్యుత్ ఏఈ బాలు నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 132/కేవీ ఈహెచ్‌టీ హాలియా సబ్‌స్టేషన్‌లో 33కేవీ మేన్‌టేన్స్ ఉన్నందున విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు తెలిపారు. గృహ, వాణిజ్య, వ్యవసాయ, పరిశ్రమల వినియోగదారులు సహకరించగలరని తెలిపారు.

పెద్దవూర మండలంలో..

పెద్దవూర : మండలంలోని అన్ని గ్రామాలలో బుధవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ దాసయ్య మంగళవారం తెలిపారు. హాలియా 132 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపడుతున్న కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని సబ్ స్టేషన్‌ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

కొండమల్లేపల్లి : మండలంలోని చింతకుంట్ల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ మాచన రఘునందన్ మంగళవారం పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని తరలించాలన్నారు. వడ్లలో తేమ 17శాతం ఉంటేనే మిల్లులకు పంపాలని సూచించారు. అనంతరం రైతులతో మాట్లాడి వసతుల గురించి తెలుసుకున్నారు.

పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడిగా జాన్‌పాల్

త్రిపురారం : మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గాన్ని మండల కేంద్రంలో మంగళవారం ఎన్నుకున్నారు. త్రిపురారం మండల ఫాస్టర్స్ ప్రెసిడెంట్‌గా జాన్‌పాల్ ఫాస్టర్, వైస్ ప్రెసిడెంట్‌గా శంకర్ నాయక్, సెక్రటరీగా యాకోబు, ట్రెజరర్‌గా గిద్యోను, జాయింట్ సెక్రటరీగా శామ్యూల్, గౌరవ అధ్యక్షుడిగా ఆమోసు కమిటీ మెంబర్‌లుగా బాలు నాయక్, రమేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన ప్రెసిడెంట్ జాన్ పాల్ ఫాస్టర్ మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఉన్న ఫాస్టర్లు అందరూ ఐక్యంగా ఉండాలని, ఎలాంటి సమస్యలు వచ్చినా కలిసికట్టుగా పరిష్కరించుకోవాలని తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ జరుపుకోవాలి



రంజాన్‌కిట్లను పంపిణీ చేస్తున్న దేవేందర్

దేవరకొండ : ముస్లింలు రంజాన్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని దేవరకొండ మాజీ మున్సిపల్ ర్మన్ వడ్త్య దేవేందర్‌నాయక్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని ఎన్‌టీఆర్ కాలనీలో గల అంబియా మజీద్‌లో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని 300మంది నిరుపేద ముస్లిలంకు ఆయన రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం మజీద్ కమిటీ సభ్యులు శాలువాతో దేవేందర్ నాయక్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో, ఈద్గా కమిటీ సదర్ అజీమొద్దీన్, అక్సా మజీద్ సదర్ అఫ్జల్, అంబియా మజీద్ సదర్ మునీరొద్దీన్, నిరంజన్, గెల్వయ్య, ఖాదర్‌బాబా, అతిక్, కరీం, ఖాదర్, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

అడవిదేవులపల్లి : రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న దుస్తులను మంగళవారం జెడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్ అందజేశారు. మండలంలోని అడవిదేవులపల్లి, ముదిమాణిక్యం గ్రామాల్లోని 50 కుటుంబాలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొత్త మల్రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్‌కె బాబ్జానీ, ఆర్‌ఐ ఠాగూర్ రామకృష్ణ, మత పెద్దలు బషీరు, ఎస్‌కె బాజీబాబా ఉన్నారు.

నిరుద్యోగ యువకుల నిరసన

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం గురుకుల నోటిఫికేషన్లలో 80శాతాన్ని మహిళలకు కేటాయించడాన్ని నిరసిస్తూ మంగళవారం పట్టణంలోని ఎన్‌ఎస్‌పీ క్యాంపులో గల మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయం ఎదుట నిరుద్యోగ యువకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నిరుద్యోగ యువకులు మాట్లాడుతూ గురుకులంలో 80 శాతం పోస్టులు కేటాయించడం చట్ట విరుద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ యువకులు శ్రీనివాస్, శంకర్, సైదులు, సైదులు, కృష్ణ, నాగేందర్, నాగయ్య, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, రాము, రమేష్, లక్ష్మణ్, సతీష్, రామకృష్ణ, ప్రశాంత్ తదితరులున్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్



దేవరకొండ : కమలాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుందని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండ మండల పరిధిలోని కమలాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని, ఇందుకు గాను దేశంలో ఎక్కడా లేని విధంగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, సర్పంచ్ ఇద్దయ్య, రవీందర్‌రెడ్డి, లక్ష్మయ్య, తిరుపతయ్య, సత్యనారాయణగౌడ్, బొడ్డుపల్లి కృష్ణ పాల్గొన్నారు.

ధాన్యాన్ని మద్దతు ధరకు అమ్ముకోవాలి

త్రిపురారం : రైతులు ధాన్యాన్ని మద్దతు ధరకు అమ్ముకోవాలని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పెద్ద దేవుల పల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వరుస క్రమంలో కాంటలు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. రైతులు ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం తీసుకవచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనుముల పాండమ్మ, జెడ్పీటీసీ ధనావత్ భరతీ, సర్పంచ్ టాకూర్ బాలరాణి బాయి, ఎంపీటీసీ అంబటి రాము, ఎంపీపీ గౌరవ సలహదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నరేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, ఏపీఎం అశోక్ కుమార్, సైదులు, దైద రవి, శ్రీకాంత్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.



పెద్ద దేవులపల్లిలో..

నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

హాలియా : కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని యాచారం, ఇబ్రహీంపేటలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ఆ సంఘం వైస్ చైర్మన్ గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుముల మండలం లోని యాచారం, ఇబ్రహీంపేట గ్రామాల్లో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ ప్రారంభించ నున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దళిత రత్న అవార్డు గ్రహీతలకు ఎమ్మెల్యే సన్మానం



దళిత రత్న అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ టౌన్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 14 న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో దళిత రత్న అవార్డులు అందుకున్న వారిని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు ఘనంగా శాలువలతో సత్కరించారు. దళిత రత్న అవార్డులు అందుకున్న వారిలో కొత్తపల్లి సైదులు, జిల్లా నరేందర్, పందిరి యాదయ్య, మాతంగి సైదులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర కోటేశ్వర్‌రావు, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి మొండికత్తి లింగయ్య, మాజీ కౌన్సిలర్ దైద సోము సుందర్, నాగేంద్రచారి, నాగభూషణం పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి



ఐకేపీ కేంద్రంలో రైతులకు పులిహోర ప్యాకెట్లను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే రేపాల

వేములపల్లి : ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలను వేసి వెంటనే కొనుగోళ్లను చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని మొల్కపట్నం, రావులపెంట, లక్ష్మీదేవిగూడెం, ఆమనగల్లు గ్రామాల్లోని ఐకేపీ కేంద్రాలను ఆయన సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకొని మాట్లాడారు. అకాల వర్షం వస్తే రైతులు ఆగమయ్యే పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులు ఆరబోసి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని లేనట్లయితే రైతులతో కలిసి ఉద్యమిస్తామన్నారు. అనంతరం రైతులకు పులిహోర ప్యాకెట్లను అందచేశారు. కార్యక్రమంలో రైతులు వెంకన్న, నరేష్, సైదులు, మారయ్య, సంతోష్, నగేష్, మారయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే బడుగుల జీవితాల్లో మార్పు



జోడో యాత్రలో పాల్గొన్న బీఎల్ఆర్

మిర్యాలగూడ : కాంగ్రెస్ పార్టీతోనే బడుగు, బలహీనవర్గాల జీవితాల్లో మార్పు వస్తుందని కాంగ్రెస్ పార్టీ మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బీఎల్ఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన జోడో యాత్ర మంగళవారం మండలంలోని బాదలాపురం, అవంతీపురం గ్రామానికి చేరుకోగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి పనులను చేపట్టలేదని, నిజమైన అర్హులకు ప్రభుత్వ పథకాలు దక్కకుండా వారి కార్యకర్తలకే అందుతున్నాయని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. ప్రజలు కూడా ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, గాయం ఉపేందర్‌రెడ్డి, దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, తిప్పన సునతి రవీందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని గద్దె దింపడమే లక్ష్యం



ప్రచార యాత్రలో పాల్గొన్న సీపీఐ నాయకులు

డిండి : భావ ప్రకట స్వేచ్ఛకు సంకెళ్లు వేస్తూ ప్రశ్నించే తత్వాన్ని చంపేయాలని ప్రయత్నిస్తున్నా బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే సీపీఐ లక్ష్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కందుకూర్, శాంతిగూడెం, నిజాంనగర్, ఆకుతోటపల్లి, దాసరినెమలిపూర్, ఖానాపూర్, జోత్యతండా, టి.గౌరారం, కామేపల్లి గ్రామాల్లో కొనసాగిన సీపీఐ ఇంటింటికి ప్రచార యాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిత్యావసర పరుకుల రేట్లను పెంచి సామాన్య ప్రజలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బీజేపీ రాజకీయ ఒత్తిడితోనే కమ్యూనిస్టు పార్టీకి జాతీయ హోదా రద్దయిందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు, దళితబంధు, పోడు భూముల పట్టాల పంపిణీ చేయాలని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా సహాయకార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, అంజయ్య నాయక్, బి.వెంకటరమణ, ఎండి.మైనోద్దిన్,తూం బుచ్చిరెడ్డి, కనకచారి, బి.శేలేష్, విజయేందర్‌రెడ్డి, రవీంద్ర, రామస్వామి, వెంకటేశ్వర్లు, శ్రీనయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి



మిర్యాలగూడ అర్బన్ : వీఓఏలకు మద్దతు తెలుపుతున్న సీఐటీయూ, రైతు సంఘం నాయకులు



వేములపల్లి : ఎంపీడీఓ దేవికకు సమ్మె నోటీసు అందజేస్తున్న వీఓఏలు



తిపురారంలో స్త్రీ నిధి కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న వీఓఏలు



పెద్దవూరలో సమ్మెకు సంఘీభావం తెలుపుతున్న శ్రీనివాస్

మిర్యాలగూడ అర్బన్ : దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఐకేపీ వీఓఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామ నిర్వాహక సహాయకుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కప్ప లక్ష్మి, బంటు చంద్రకళ మాట్లాడుతూ.. వీఓఏలను సెర్ప్ ఉ ద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీరి సమ్మెకు సీఐటీయూ, రైతు సంఘం ప్రతినిదులు తిరుపతి రామ్మూర్తి, వీరేపల్లి వెంకటేశ్వర్లు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు లక్ష్మీపార్వతి, జాను, నాగలక్ష్మి, శైలజ, రాజేశ్వరి, శౌరమ్మ, లక్ష్మణ్, మంగమ్మ, పుష్ప, నాగమణి, విజయలక్ష్మి తదితరులున్నారు.

పెద్దవూర : ఐకేపీలో పనిచేస్తున్న వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని బీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ పొదిల శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో ఐకేపీ వీఓల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరవదిక సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. 20 ఏళ్లగా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పనిచేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక వెనుబాటును కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు దుర్గయ్య, నాయకులు పద్మ, పార్తీ శంకర్, పద్మ, బిక్షం, రజిత, సత్యనారాయణ, రమేష్‌రాథోడ్, రాజేందర్, భాగ్య పాల్గొన్నారు.

త్రిపురారం : మండల కేంద్రంలో త్రిపురారం మండల వ్యాప్తంగా గ్రామాలలో ఉన్న వీఓఏలు చేస్తున్న నిరసన మండల కేంద్రంలోని స్త్రీ నిధి కార్యాలయం రెదుట రెండో రోజు మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ సందర్భంగా మండల వీఓఏల సంఘం అధ్యక్షుడు సైదులు మాట్లాడుతూ.. ప్రభుత్వం వీఓఏలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో పుష్పలత, పద్మ, సరిత ఉన్నారు.

వేములపల్లి : రాష్ట్రంలో వీఓఏలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వీఓఏల మండల అధ్యక్షురాలు అంకెపాక రాణి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంపీడీఓ అజ్మీరాదేవికకు సమ్మె నోటీసు అందజేసి ఆమె మాట్లాడారు. ఐకేపీ, వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి పని భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26వేలు అందించాలని, రూ.10లక్షల ప్రమాదబీమా, ఆరోగ్య బీమా కల్పించాలని, అర్హులైన వీఓఏలను సీసీలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వీఓఏలు పాల్గొన్నారు.

వేములపల్లి : రాష్ట్రంలో వీఓఏలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వీఓఏల మండల అధ్యక్షురాలు అంకెపాక రాణి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంపీడీఓ అజ్మీరాదేవికకు వినతిపత్రం అందజేసి ఆమె మాట్లాడారు. ఐకేపీ, వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి పని భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26వేలు అందించాలని, రూ.10లక్షల ప్రమాదబీమా, ఆరోగ్య బీమా కల్పించాలని, అర్హులైన వీఓఏలను సీసీలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వీఓఏలు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక తెలంగాణ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : మత సామరస్యానికి ప్రతీక తెలంగాణ రాష్ట్రమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మైనార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవరకొండ నియోజకవర్గంలో ఇఫ్తార్ విందుకు గాను రూ.3లక్షలు మంజూరైనట్లు తెలిపారు. 1500 మంది నిరుపేద ముస్లింలకు దుస్తువులు పంపిణి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ గోపిరాం, మున్సిపల్ వైస్ చైర్మన్ రాహత్‌అలీ, ఉజ్జిని విద్యాసాగర్‌రావు, రయీస్, తౌఫిక్, జావిద్, పొన్నెబోయిన సైదులు, బషీర్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

రోజువారి కూలి రూ.600 చెల్లించాలి



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న రవినాయక్

పెద్దవూర : ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు రోజువారి కూలి రూ.600లు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జటావత్ రవినాయక్, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ నరేష్‌నాయక్‌లు అన్నారు. మంగళవారం వారు మండలంలోని గేమ్యానాయక్‌తండాలో పనిచేస్తున్న ఉపాధి కూలీల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని మాట్లాడారు. వలసలను నివారించి కూలీలకు పని కల్పించాలన్న ఉద్దేశ్యంతో తీసుకువచ్చిన ఉపాధి పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. కేరళ రాష్ట్రంలో ఉపాధి కూలీ రోజుకు రూ.600 ఇస్తున్నారని, తెలంగాణలో రూ.200 లు రావడం లేదన్నారు. పని ప్రదేశంలో కూలీలకు తాగటానికి కనీసం తాగునీరు, నీడ కోసం టెంట్లు లేవ న్నారు. కూలీలకు రోజులో రెండు పూటలా హాజరు వేసే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమావత్ రాందాసు, సైదులు, మునినాయక్, స్వామి, మహేష్, మోతీలాల్, సుగుణ, జయ, సోని, అమీబి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలపై విచారణ

మిర్యాలగూడ : దామరచర్ల మండలం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సర్వే నంబర్ 825లో అక్రమ కట్టడాలపై స్థానిక నాయకులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో మంగళవారం దామరచర్ల ఎంపీఓ ఎండీ.మోసిన్‌బిన్‌అహ్మద్ విచారణ చేపట్టారు. గ్రామపంచాయతీ కార్యదర్శి, ఫిర్యాదుదారుల సమక్షంలో విచారణ చేపట్టారు. అసెస్మెంట్ రిజిస్టర్‌ను స్వాధీనం చేసుకుని ఫిర్యాదుదారు వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఈ విషయంపై దామరచర్ల తహసీల్దార్ గణేష్‌కు జరిగిన అవకతవకలపై నివేదికను అందజేసినట్లు తెలిపారు. తహసీల్దార్ ఇచ్చే నివేదిక ఆధారంగా జిల్లా పంచాయతీ అధికారికి నివేదికను సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు తాళ్లపల్లి విజయ్, అల్లంపల్లి వసంత్, క్రాంతి, బీఎస్పీ మండల అధ్యక్షుడు బి.నగేష్, చందాల సదానందం, తాళ్లపల్లి సురేష్, నాగటి జోసఫ్, రవీందర్‌లు ఉన్నారు.

ఎస్టీ కార్పొరేషన్ రుణాలు అందించాలి




మాట్లాడుతున్న సక్రునాయక్

పెద్దవూర : ఎస్టీ కార్పొరేషన్ రుణాలను తక్షణమే అందించాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమావత్ సక్రునాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో నిర్వహించిన ఎల్‌హెచ్‌పీఎస్ మండల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నియోజవర్గంలోని ఆరు మండలాలకు సంబంధించి 2020–21 ఆర్థిక సంవత్సరానికి గాను గిరిజనులు ఎస్టీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు చేసుకున్నారని, రెండేళ్లయినా మంజూరు చేయడం లేదని ఆరోపించారు. నియోజకవర్గంలో రాజకీయ వర్గపోరుతో అర్హులైన నిరుపేద గిరిజనులకు రుణాలు అందటం లేదని వాపోయారు. వెంటనే అర్హులైన గిరిజనులకు ఎస్టీ కార్పొరేషన్ రుణాలను అందించాలని అన్నారు. ప్రతి గ్రామపంచాయతీకి 100 యూనిట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎల్‌హెచ్‌పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, నాయకులు మునినాయక్, వాలానాయక్, శివ, రమేష్, ద్రసు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

హాలియా : అనుముల మండలంలోని పులిమామిడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త ఆడెపు లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువనాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి మంగళవారం పులిమామిడిలోని బాధిత నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చారు. ఈ సందర్భంగా కుందూరు జైవీర్‌రెడ్డి ఆ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అదే విధంగా గ్రామంలోని నడ్డి రామచంద్రయ్య బాధిత కుటుంబాన్ని కుందూరు జైవీర్‌రెడ్డి పరామర్శించాడు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ అనుముల మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజారమేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాలే సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ దుర్గమ్మ, గ్రామ శాఖ అధ్యక్షుడు మాలే జాన్ రెడ్డి, ఆడెపు కొండయ్య, పరమేష్, దుర్గయ్య, వెంకట్‌రెడ్డి, రాములు ఉన్నారు.

స్వయం సమృద్ధి సాధించాలి



మాట్లాడుతున్న ఏసీడీపీఓ సువర్ణ


పెద్దవూర : బాలికలు స్వయం సమృద్ధిని సాధించి అన్ని రంగాల్లో రాణించాలని ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు ఏసీడీపీఓ సువర్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కేజీబీవీలో «బేటీ బచావో.. బేటీ పడావో» కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. నల్లగొండలోని మహిళా ప్రాంగణంలో నిర్వహిస్తున్న కంప్యూటర్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ, బ్యూటిషన్ కోర్సులను వేసవి సెలవుల్లో పదవ తరగతి పూర్తయిన బాలికలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ బాషిపాక కమలాబాయి, కేజీబీవీ ఎస్ఓ జ్యోత్స్న, ఉపాధ్యాయులు నాగలక్ష్మి, సరిత, అరుణ, సిబ్బంది స్రవంతి, జ్యోతి, శోభారాణి, రోజా పాల్గొన్నారు.

రంజాన్ తోఫా అందజేత

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని పలు వార్డుల్లో మంగళవారం రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నలమోతు సిద్ధార్థ స్థానిక మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో కలిసి ముస్లింలకు రంజాన్ తోఫాను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మగ్దుంపాష, కౌన్సిలర్లు ఇలాయాస్, ఉదయ్ భాస్కర్, ఎండీ ఖాధర్, గొంగడి సైదిరెడ్డి, ఖాజామొయినోద్దీన్, హబీబ్ పాల్గొన్నారు.

డౌ హిల్ హైస్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని రెడ్డికాలనీలో గల డౌహిల్ హైస్కూల్లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెడల్స్‌తో పాటు సర్టిఫికెట్స్ అందజేశారు. అనంతరం విద్యార్థులతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కారర్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పి.సాయిశ్రీనివాస్, ప్రిన్సిపల్ శ్రీకాంత్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న స్కూల్ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్

పొరపాట్లను ఉపేక్షించం



మాట్లాడుతున్న డీఆర్‌డీఓ కాళిందిని

దేవరకొండ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పొరపాట్లు జరిగితే ఉపేక్షించేది లేదని డీఆర్‌డీఓ కాళిందిని హెచ్చరించారు. దేవరకొండ మండల పరిధిలోని 39 గ్రామపంచాయతీల్లో 2019 నుంచి 2023 మార్చి వరకు దాదాపు రూ.23 కోట్లతో చేపట్టిన పనులకు సంబంధించి 12వ విడత సామాజిక తనిఖీలో ఆమె మాట్లాడారు. ఆయా గ్రామపంచాయతీల్లో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై చర్చించారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, ఎంపీడీఓ శర్మ, ఏపీడీ రవీందర్, అంబుడ్స్‌మన్ గోరి, నిరంజన్, ఎంపీఓ సీవీఎస్.రావు, ఏపీఓ రామచంద్రయ్య, ఎస్ఆర్‌పీ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని జమ్మనకోట తండాలో సీఆర్‌పీఎఫ్ జవాన్ రమావత్ లక్ష్మనాయక్ తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు గాను ఎక్కడో దేశ సరిహద్దుల్లో పనిచేస్తున్న జవాన్ లక్ష్మనాయక్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కాశయ్య, మునినాయక్, ఉప సర్పంచ్ మునినాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.